నిత్య జీవితంలో, ప్రతి అనుభవమూ సామాన్యులకు బాధాకరంగానే ఎదురవుతోంది అందుక్కారణం ఏ ఎదుటివ్యక్తిలోనో కనిపిస్తూనే వుంటుంది. అయితే, అది నిజమేనా?

స్కూలునుంచి వచ్చిం తర్వాత ఓ అయిదారుసార్లైనా రవి యింట్లోంచి బైటికి, బైటినుంచి యింట్లోకి తిరిగాడు.

* * * *

రోజు రోజుకీ రామారావుకి అనుమానాలు యెక్కువవుతున్నాయి చాలా రకాల అనుమానాలు, చాలా రకాలుగా రామారావుని యిబ్బంది పెడుతున్నాయి ఈ అనుమానాల కారణంగా అసలే అంతంత మాత్రంగా వుంటున్న వుత్సాహం మరీంతగా అడుగంటిపోతోంది రామారావు జీవితంలో.

రామారావు మనస్థితికి తగినట్లే వుంటోంది అతని ఆఫీసు పరిస్థితి. వెళ్ళటమంటే పొద్దున పదింటికి ఖచ్చితంగా వెళ్ళాలికానీ, తిరిగి బైటపట్టానికి సరైన టైమంటూ లేకుండా పోయింది. ప్రయివేటు సర్వీసు. ఆ ఆఫీసువరకు మేనేజర్ మాట శాసనం లాంటిది. కనీసం ఆరో ఏడో సాయంత్రం ఆఫీసునుంచి తొందరగా బైటపడితే బావుణ్ణనివుంది రామారావుకి

యాడాదిక్రితం ప్రమోషన్ మీద ఆశ కొద్దీ తనంతగా తానే చాలా పనులు నెత్తిన వేసుకున్నాడు రామారావు. ప్రమోషన్ రాలేదు సరికదా. చాలా రకాల గాడిదచాకిరీ తలకి చుట్టుకుంది. ఇబ్బంది పెట్టే సేట్మెంట్స్, టేలీకాని ఎకౌంట్స్ మేనేజర్ రామారావుకి అప్పచెప్పటం మొదలు పెట్టాడు. "నావల్లకాదు, నేను చెయ్యను"- అని చెప్పాలని వున్నా రామారావు చెప్పలేని పరిస్థితిలో పడ్డాడు. వర్క్ ఆలస్యం అయినా అనుకున్నట్టు జరక్కపోయినా ట్రాన్స్ఫర్ భయం వొకటి పెట్టాడు మేనేజర్ రామారావుకి. హెడ్ క్వార్టర్స్ బొంబాయి. తనని అక్కడికి ట్రాన్స్ఫర్ చేస్తే. యీ జీతంతో ఆ నగరంలో బ్రతకటం ఎంతటి నరకమో వూహించలేనంత అమాయకుడేం కాదు రామారావు ఈ పరిస్థితివల్ల ఆఫీసులో వున్నంతసేపూ ఏ పని ఏ క్షణాన నెత్తికి చుట్టుకుంటుందో అన్న భయమే సరిపోతోంది రామారావుకి.

టంచన్‌గా అయిదింటికి కాకపోయినా, ఆరున్నరకి బైటపడ్డాడు ఆరోజు ఆఫీసునుంచి రామారావు. బైటికి వచ్చీరాగానే హోటల్‌కి వెళ్ళి వేడివేడి కాఫీ తాగేటప్పటికి మరింత వుత్సాహం వొచ్చింది హోటల్ బిల్లు యిస్తూ. పర్స్‌లో వున్న కాయితాన్ని తీసి మరోసారి ఎడ్రసు చూసుకున్నాడు. "మహా వుంటే వో మైలు వుంటుంది నెమ్మదిగా నడిస్తేసరి." అనుకున్నాడు అలా అనుకుని ముందుకు నడుస్తుంటే తొమ్మిదేళ్ళ కొడుకు రవి ముఖం కళ్ళముందు మెదిలింది రామారావుకి.

* * *

అప్పటికి అది పదిహేనోసారి రవి యింట్లోంచి బైటికి, బైటినుంచి యింట్లోకి తిరగటం. యింట్లోంచి బైటికి వచ్చినప్పుడల్లా అరుగుమీద నిలబడి కనీసం ఓ అయిదారు నిముషాలేనా తండ్రి రాకకోసం యెదురు చూస్తున్నాడు. ఆ సన్నటి చీకటి వీధితప్ప తండ్రి వస్తున్న జాడ యెక్కడా కనిపించటంలేదు.

సాయంత్రం స్కూలునుంచి వచ్చిం దగ్గర్నించీ తండ్రి రాకమీదే వుంది రవి దృష్టంతా. అప్పటికీ ఓ రెండు మూడు సార్లు అడిగాడు తల్లిని. "ఇవాళేనా, నాన్నగారు తీసుకొస్తానన్నారా?" అని. "ఆఫీసునుంచి వొచ్చేటప్పుడు తప్పకుండా తీసుకొస్తా నన్నా"రని చెప్పింది సుశీల. అందుకే మరింత ఆతృతగా యెదురు చూస్తున్నాడు రవి.

"నువ్వు అన్నం తిని పడుకో. నాన్న రాగానే లేపుతా" అంది సుశీల. అయినా వినలేదు రవి. కాస్సేపు తల్లి దగ్గర కూచోటం. తిరిగి లేచి వీధిలోకి వెళ్ళటం. వీధిలో కాసేపు ఎదురుచూసి తిరిగి లోపలికి రావటం. యిలాగే గడుపుతున్నాడు.

* *

అరగంటపైనే పట్టింది నడిచి రామారావు ఆ షాపు చేరటానికి. నోట్సులు, పెన్సిళ్ళు, స్కేళ్ళు, రబ్బర్లు.... నానా హడావిడిగా వుంది. అలసట తగ్గినట్లు వుంటుంది. కాస్త రద్దీతగ్గినటు వుంటుందని, కొంచెం వెనగ్గా నిలబడ్డాడు.

కాస్సేపటికి షాపతనే అడిగాడు. "ఏం కావాలండీ" అని. చేతిలోవున్న కాయితం యిచ్చాడు రామారావు.

"అయిదోక్లాస్ యింగ్లీషు టెక్స్టుకదండీ. అరెరే.... ఇప్పుడే ఓ గంటక్రితం లాస్ట్ కాపీ వుంటే యిచ్చేశాను" అన్నాడు.

రామారావు వొంట్లోని వోపికంతా నీరు కారినట్లైంది.

"ఒక్క కాపీకూడా లేదా.... కొంచెం వుందేమో చూడండి చాలా దూరంనుంచి వచ్చాను పైగా మీ షాప్‌లో దొరుకుతుందని మా వాడిస్కూల్లో చెప్పారట. కావాలంటే చీటీమీద చూడండి. మీ షాపుపేరు. ఎడ్రస్ రాసి వున్నాయి" అన్నాడు రామారావు.

"కరక్టే.... యివాళే అయిపోయాయి. ఈ పుస్తకానికి యెంత డిమాండో చెప్పలేను. ఎన్ని తెప్పించినా అయిపోతున్నాయి. రేపు రండి యిస్తాను. పొద్దున్నే వస్తాయి" అన్నాడు.

మర్నాడు మళ్ళీ రావటం అనేటప్పటికి అప్పుడే నీరసం వొచ్చింది రామారావుకి. ఇటువేపు రావాలంటే తొందరగా బస్సు లందవు. నడిచి రావాలి. అదీకాక ఆఫీసులోంచి ఎప్పటికి బైటపడటం జరుగుతుందో ఆలోచనలో పడ్డాడు.

"మీకు మరీ యిప్పుడే అవసరం అంటే- పక్కనే బుక్స్ అమ్మే అతను ఒకతను వున్నాడు. కుర్రాణ్ణి పంపించి వుంటే పట్టుకు రమ్మంటాను. కానీ వాడిది అంతా బ్లాక్ వ్యాపారం. యీ ఆరు రూపాయల పుస్తకానికి పది రూపాయలు తీసుకుంటాడు- కావాలంటే చెప్పండి.... తెప్పిస్తా.... లేకపోతే రేపు రండి...." అన్నాడు చీటీ తిరిగి యిచ్చేస్తూ.

కాస్సేపు మళ్ళీ ఆలోచించాడు రామారావు. చూస్తూ చూస్తూ నాలుగు రూపాయలు యెక్కువ ఖర్చు చెయ్యాలనిపించ

లోటు

వి. రాజారామ మోహనరావు



లేదు. అదీకాక జేబులో పది రూపాయల్లేవు. ఎనిమిదే వున్నాయి. "ఎలాగోలాగ రెపువీలుచేసుకుని వస్తేసరి" అనుకున్నాడు నీరసంగా వెనక్కి తిరుగుతూ. ఓ నాలుగడుగులు వేశాక మళ్ళీ వెనక్కి తిరిగి షాపుదగ్గరికి వచ్చాడు.

"రేపు సాయంత్రం వస్తాను. ఓ కాఫీ వుంచండి. మీ షాపు యెన్నింటిదాకా వుంటుంది?" అనడిగాడు.

"రాత్రి తొమ్మిదింటిదాకా వుంటాం. రండి" అన్నాడు షావతను. అక్కడ్నించి రెండు బస్సులు మారి రామారావు యిల్లు చేరడానికి రెండుగంటలు పట్టింది.

"ఓ గంట ముందేనా వెళ్ళానుకాను. ఆ ఆఖరి కాపీ నాకే దక్కేదేమో" అనుకున్నాడు రామారావు. ఇల్లు చేరేవరకూ ఆలోచిస్తూనే వున్నాడు రామారావు. "వున్నది యిద్దరు పిల్లలు వచ్చే ఏడు సునీతకీ అయిదో ఏడు వస్తుంది దాన్ని స్కూల్లో వెయ్యాలి. వీడి ఒక్కడి చదువుకే యింత యిబ్బంగా వుంటు. యింకదాని చదువూ వొస్తే....రవి యిప్పుడు అయిదో క్లాసు చదువంతా అయి వాడు చేతికి అంది రావటానికి మరో పదిహేనేళ్లో. యిరవై ఏళ్లో పడుతుంది. అప్పటికి తనకి యాభై దాటతాయి. అన్నాళ్ళు యిన్ని పాట్లు పడితే అప్పుడు మాత్రం వాడు తనని చూస్తాడన్న గ్యారంటీ ఏమిటి?.. మళ్ళీ అనుమానం.. ఛఛ చూస్తాడు. ఎందుకు చూడడు. తండ్రి అన్న అభిమానం వాడికి మాత్రం వుండదూ వుంటుంది.. అవును అసలు తను వాడికి తండ్రేనా? వాడు తన కొడుకే అనుకోటానికి ఏమిటి ఆధారం." వులికిపడ్డాడు రామారావు.

"ఛీ....ఛీ.... ఏమిటీ వెధవ ఆలోచన" అనుకున్నాడు.

"నాకు రాయాలని....."

నాకు రాయాలని లేదు.

ఎందుచేతనంటే :

ఈ ఎండకి వసలేదు. ఆరీ ఆరని గాయంచాలా ఉంది. ఈ వెన్నెల వెలి వెలి బూడిదలా ఉంది. ఈ గాలంతా బిగిసిపోయి చచ్చింది. ఈ చెట్లన్నీ ముసిలిగా ముణుచుకుపోయేయి. ఈ నీడలన్నీ కొరడబారిపోయేయి. ఈ నదులన్నీ ఇసకైపోయేయి. ఈ సముద్రమంతా చల్లారిపోయింది.

నాకు రాయాలని లేదు.

ప్రభువులంతా ఏడురంగుల నీడల్లో మునిగి తేలి మురుస్తున్నారు. పచ్చినెత్తుర్ని పరమాన్నం అనుకొంటున్నారు. వారి గుమాస్తాలు మందడిగోడల తగువుల్లో తన్నుకొంటున్నారు ; వారి కూలీలు యూనియన్ తగువుల్లో కురు పాండవుల్ని మరిపిస్తున్నారు. అంతేకాదు. పచ్చడి మెతుకులే పదివేలనుకొంటున్నారు. దేవతా వస్త్రాలే దివ్య వస్త్రాలనుకొంటున్నారు.

నాకు రాయాలని లేదు. ఎంచేతనంటే మరి చూడండి :

నీతులు గోతుల్లోకి పోతున్నాయి. పాపాలు కొండలెక్కి కోటలు కట్టుకొంటున్నాయి. వారి బందూకులు బ్రహ్మ చెముడు డొంకల్లా పెరుగుతున్నాయి. జనాన్ని వేటాడుతున్నాయి.

నాకు రాయాలని లేదు.

ఇటు జనంలో అజ్ఞానం అక్షరంగా వుంది. అటు పాలకుల తుపాకీలకి అక్షరాలు పూలతోరణాలు కడుతున్నాయి. ఎక్కడ చూసినా మబ్బుగానూ, గబ్బుగానూ వుంది.

అయితే సరేకాని నాకు అందుకే రాయాలని వుందేమో.

ఈ ఎండని నాకు వెండిలా మండించాలని వుంది; ఈ వెన్నెల్ని మంచినీటితో కడగాలని వుంది; ఈ గాలికి ప్రాణంపోసి పరిగెట్టించాలని వుంది ; ఈ కొమ్మల్ని కెరటాల్లా లేపించాలని వుంది; ఆ నీడల్ని చెలరేగింపించాలని ఉంది; ఈ సంద్రాన్ని ఉడుకులెత్తించాలని ఉంది; ఈ నదులన్నీ నయాగరా జలాలు కావాలని ఉంది.

అవును నాకు రాయాలనే వుంది.

నాకు ఈ ప్రభువుల్ని ఈడ్చి ఎండబెట్టాలని వుంది; వారి గుమాస్తాలని గుద్ది కూర్చోబెట్టాలని ఉంది; కూలి కులాలన్నీ ఏకం కావాలని ఉంది; పచ్చడి మెతుకులూ దేవతా వస్త్రాలూ మాత్రమే వారికి పరమార్థం కాకూడదని ఉంది.

నాకు రాయాలని వుంది. ఎందుకంటే:

నీతుల బంగారాన్ని తవ్వి తీయవలసి వుంది. కొండలమీది కోటల్ని కూల్చవలసి వుంది. బ్రహ్మచెముడు డొంకల్ని దుంప నాశనం చెయ్యవలసి వుంది. అక్షరం అజ్ఞానాన్ని తన్ని తొసేయవలసి వుంది. పాలకుల బందూకుల ప్రాణాల్ని జనసేన తీయవలసి వుంది.

అవును. నాకు రాయాలని వుంది.

జ్ఞానదీపం వెలగాలి, మబ్బులన్నీ తొలగాలి, మంచిగంధం వీయాలి.

—నిషారా

ఈ రకం ఆలోచన యిప్పుడేకాదు. అంతకుముందూ ఒకటి రెండు సార్లు వొచ్చింది రామారావుకి. దానికి కారణం భార్య సుశీలపట్ల అనుమానం మాత్రం కాదు. ఏ ఆధారం, కారణంలేని విచిత్రమైన ఆలోచన అది. ఆ ఆలోచన వొచ్చినప్పుడల్లా బాధపడతాడు. అసలు ఏ తండ్రికైనా వీడు నా కొడుకే అని నిర్థారణగా తెలిసే ఆధారం ఏముంది అన్న అనుమానం ఆ ఆలోచనతోపాటు రావటం. తిరిగి తనని తను తిటుకోటం రామారావుకి యిదివరకూ అనుభవంలో వుంది. అదీకాక రవిలో రామారావు పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. ఆ విషయం రామారావుకీ తెలుసు.

ఇదే కాదు యిలాంటి పిచ్చిఆలోచనలు చాలా వొస్తున్నాయి రామారావుకి. తను ఎన్నాళ్ళు బతుకుతాడు? బతికిమాత్రం యింకేం వుంది జీవితంలో? ఆఫీసు.... డబ్బు.. భయం.. యింతే కదా? ఒకవేళ అకస్మాత్తుగా సుశీల చచ్చిపోతే పిల్లల్ని పెంచటం ఎలా?

ఇలాంటి అనవసరమైన ఆలోచనలు కలిగించే బాధ. చిరాకేతప్ప వాటికి కారణం తెలియటంలేదు రామారావుకి. పరోక్షంగా తనని యింత నిస్పత్తువకి, నిరాశకి దిగజార్చిన సాంఘిక పరిస్థితులు. అన్ని రకాలుగా కల్తీఅయి తనని వుక్కిరి బిక్కిరి చేసున్న ఆర్థిక వొత్తిడి... దాని అసలు స్వరూపం రామారావుకి తెలియవు. ఇలాంటి ఆలోచనలకి నరాల బలహీనత, శారీరకమైన నీరసమే కారణం అని సరిపెటుకుంటూ గడుపుతున్నాడు.

ఆఫీసు అలసట. ఆ పైన మరో మూడు గంటల నిరుత్సాహాన్ని పోగేసుకుని రాత్రి తొమ్మిదవుతూండగా యిల్లు చేరాడు రామారావు.

అంతవరకూ ఆతృతగా, ఓపిగ్గా మెలకువగా కూచున్నరవి గుమ్మంలోనే అడిగాడు తండ్రిని. "నాన్నా యింగ్లీషు టెక్స్టు తెచ్చావా" అని.

"లేదురా. ఆ కొట్లోకూడా అయిపోయాయట. రేపు యిస్తానన్నాడు. రేపు తెస్తా" అన్నాడు రామారావు లోపలికొస్తూ.

రవికి కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి. గుమ్మం దగ్గర్నించి లోపలికూడా రావాలనిపించలేదు. సాయంత్రంనుంచీ ఎదురు చూసినా తండ్రి పుస్తకం తేలేదు. అంతే తెలుస్తోంది రవికి. ఉక్రోషంగా వుంది.

"నిద్రపోకుండా వెర్రివెధవ సాయంత్రంనుంచీ ఎదురుచూస్తున్నాడు." అంది సుశీల నెమ్మదిగా.

"నన్నేం చావమంటావు చెప్పు.... అంతకీ మైలు నడిచి చచ్చి చచ్చి వొచ్చాను. ఆ కొట్లోను అయిపోయాయి. అంతకుముందే అన్నిషాపులూగాలించాను. వెధవ పుస్తకాలు.... వెధవ చదువు...." అన్నాడు విసుగ్గా అరుస్తూ.

సుశీల యింకేం మాట్లాడలేదు. భర్త విసుగు, నిస్పత్తువ తెలుసు....యిటూ ఏం మాట్లాడలేదు.... అటు పసి మనసు.... కన్న కడుపు....రవికీ ఏం చెప్పలేదు. గుమ్మందాకా వెళ్ళి రవిని దగ్గరికితీసుకుంది. మాటలలో రవికి ఏం చెప్పలేకపోయినా ఆ తల్లి చేతులు రవి తలని, ముఖాన్ని వోదార్పుగా తడిమాయి. అలా తడుముతుంటే రవి బుగ్గలమీద కన్నీటి తడి చురుక్కుమని మంటలా తగిలింది సుశీల వేళ్ళకి.

* * *

వీపుమీద కేన్వాస్ బేగ్‌లోని పద్దెనిమిది

నోట్సులు, ఏడు టెక్స్టులు, టిఫిన్ డబ్బా, అన్నీ తొంభై కిలోల బరువులా వున్నాయి రవికి. స్కూలువేపు నడుస్తున్నాడన్న మాటేగానీ ఉత్సాహంగా లేదు.

"ఇంగ్లీషు టెక్స్టు లేదు. ఎలాగ?" అదే ఆలోచన. రాత్రి తండ్రి విసుగ్గా అరిచిన అరుపులు యింకా వినవడుతున్నట్టే వున్నాయి.

"మూడో క్లాసప్పుడు యిలా కాదు. టీచర్ బుక్స్ లిస్ట్ యివ్వగానే వెంటనే అన్ని పుస్తకాలు కొనేశాడు నాన్నే. పైగా తనని కూడా బజారుకి తీసుకెళ్ళాడు. ఆ రోజు హోటలుకూ్కడా వెళ్ళారు. గులాబ్ జాం, పూరీ తిన్నాడు తను.... యిప్పుడే యీ గొడవంతా.."

పొద్దున్నే ఎనిమిదింటికి ఇంటిదగ్గర అన్నం తిని బైలుదేరతాడు రవి. తొమ్మిదింటికి స్కూలు.. స్కూలుకి నడక. పుస్తకాల మోత, మధ్యాహ్నంటిఫిన్ డబ్బాతిండి. తిరిగి సాయంత్రం నాలుగున్నరకి యిల్లు. యింత శ్రమ. యీ చదువు వెనక ప్రయోజనం ఏమిటో చాలా మందికి తెలియనట్టే రవికీ తెలియదు. తొమ్మిదేళ్ళ ఆ వయసులో ఆనందపట్టానికి ఎంత చిన్న విషయం చాలో, మధనపట్టానికి అంతకన్నా చిన్న కారణం చాలు.

ఇంగ్లీషు పుస్తకం గురించి టీచర్ రోజూ అడుగుతోంది అంతకు ముందు రోజు గట్టిగా వార్నింగ్ యిచ్చింది. ఆ పీరియడ్ అంతా క్లాసులో నిలబెట్టింది. ఏ కొట్లో దొరుకుతుందో ఎడ్రస్ రాసిచ్చింది మర్నాడు తప్పకుండా తెచ్చుకోమంది.

ఆ పుస్తకం లేకుండా క్లాసుకి వెడుతున్నాడు. భయం మనసులో ముల్లులా కదుల్తోంది రవికి. మొదటి పీరీడే ఇంగ్లీషు క్లాసు. ప్రాణాలు బిగబట్టుకుని కూచున్నాడు రవి క్లాసులో. అటెండెన్సు పలికేటప్పుడే తడబడ్డాడు. రవి భయపడుతున్న సమయం రానే వచ్చింది.

"టెక్స్టు బుక్స్ లేనివాళ్ళు నిలబడండి" అంది సుజాత టీచర్. నెమ్మదిగా లేచాడు రవి. రవితోపాటు మరో అయిదారుగురు లేచి నిలబడ్డారు.

"నిన్న అంతగా చెప్పినా యివాళ కూడా తెచ్చుకోలేదన్నమాట" అంది సుజాత టీచర్.

ఎవరూ మాట్లాడలేదు.

"మీకు మాటలతో చెపితే లాభంలేదు" అంది. చేతిలో కేన్ వూపుతూ ముందుకి అడుగేసింది. మొదటి పిల్లాడి చేతి మీద కేన్ ఛెళ్ళుమంది రవి వులిక్కిపడ్డాడు. మరో నిముషం గడవకముందే రవి వొళ్ళు

ఉగాది శుభాకాంక్షలతో!

గ్రామ్సు: GOPALTWINE

ఫోన్సు
352
353
354

శ్రీగోపాలకృష్ణా జ్యూట్ మిల్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు & ఫ్యాక్టరీ
బొబ్బిలి - 532558
(విజయనగరం జిల్లా)

నాణ్యమైన అన్నిరకముల పురిత్రాళ్లు తయారీదారులు

సి. అచ్యుతరావు
డైరెక్టర్

సి.వి. సీతారామస్వామి
మేనేజింగ్ డైరెక్టర్

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాతి ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

GAUTAM CHIKITSALAYA
(S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A..
[illegible] విద్యాచార్య సెక్సు స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరంలేదు హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

రాఘవాస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA



తిరిగి ఝల్లుమంది. మిగిలిన వాళ్ళని టీచర్ కొడుతున్నంతసేపూ రవి భయం పెరుగుతూనేవుంది. చేతిలో బెత్తంతో వస్తున్న టీచర్ మీదకొస్తున్న పాములా కనిపించింది రవికి. కళ్ళప్పగించి చూస్తూ నిలబడ్డాడు.

సుజాత టీచర్ చెప్పకుండానే చేతులు చాపాడు. రాతకి పుస్తకాలు పట్టుకోటానికి యిబ్బందివుంటుందేమోనని సుజాత టీచర్ రవి ఎడంచేతిమీద కొట్టింది. దెబ్బ "అమ్మో....!" అని అరవబోయి బాధని గొంతులోనే కుక్కేసుకున్నాడు రవి. బెత్తంతోపాటే ఎర్రగా బొబ్బెక్కింది రవి అరచెయ్యి. మరి కాస్సేపటికి కానీ దెబ్బతగిలినచోట మంట తెలియలేదు

"రేపైనా తెచ్చుకోండి.... లేకపోతే రెండు చేతులూ మంటెక్కుతాయి...." అంది సుజాత టీచర్.

మండుతున్న చేతిని రాసుకుంటూ ఆ రోజు ఆ పీరియడంతా నిలబడ్డాడు రవి.

* * *

అంతకుముందు రోజుకన్నా ఆతృతగా వెళ్ళాడు రామారావు బుక్‌షాప్‌కి. రాత్రి సుశీలముందు రవిముందు అంత గట్టిగా విసుక్కున్నందుకు గిల్టీగావుంది మనసులో రామారావుకి.

షాప్ చేరగానే "ఏమండీ బుక్ యిస్తారా" అనడిగాడు గుర్తుకోసం చీటీ తీసి చూపిస్తూ.

"సారీ సార్.. యివాళ సప్లైరాలేదు." అన్నాడు నిన్నటి మనిషే. నిన్న అతను మాట్లాడిన తీరుకి, యివాళ అతను మాటాడిన తీరుకి భేదం కనిపించింది రామారావుకి

"పోనీ ఆ పక్కన అతనెవరిదగ్గరో బ్లాకులో దొరుకుతుందన్నారు.... దొరుకుతుందా ?" అన్నాడు.

"ఓ యస్ దానికేముంది. అతని బిజినెస్సే అది—పది రూపాయలివ్వండి తెప్పిస్తా" అన్నాడు.

రామారావు అనుమానం తీరిపోయింది. బ్లాకులో కొంటే తప్ప పుస్తకం దొరకదని అర్థమైపోయింది.

షాప్ అతను పుస్తకం యిస్తాడన్న నమ్మకంతో ఆరు రూపాయలే తెచ్చాడు. అగీకాక చేతిలో డబ్బూలేదు. ఎవరి దగ్గరేనా అప్పు చెయ్యాలి.

చేసేదేంలేక వెనక్కి తిరిగాడు రామారావు. ఒక్క పుస్తకం ఆరు రూపాయల విలువ ! తననీ, సుశీలనీ, రవినీ యింతగా మధనపెట్టటం గొప్ప అయోమయంగా అనిపించింది రామారావుకి. ఇంక చేసేదేం కనిపించలేదు. మర్నాడు పది అప్పుచేసేనా తీసుకొచ్చి పుస్తకం బ్లాకులో కొనాలనుకున్నాడు.

రామారావు యిల్లు చేరేవరకు రవి నిద్రపోకపోయినా, నిన్నటిలా లోపలికి, బైటికి తిరుగుతూ యెదురు చూట్టంలేదు.

"రేపు తప్పకుండా తెస్తాను సుశీలా ఆ పుస్తకం.రవికి చెప్పు ఒక్కరోజు యెలాగేనా గడపమను" అని తండ్రి అంటున్న మాటలు రవీ విన్నాడు.

* * *

మామూలుగానే తెల్లారింది. రోజులా మామూలుగానే తయారై స్కూలుకి బైలుదేరాడు రవి. స్కూలుదాకా వెళ్ళేవరకూ మధనపడుతూనే వుంది ఆ చిన్న మనసు. స్కూలు గేటుదాటి రెండడుగులు వేశాడు. వేసి మళ్ళీ వెనక్కి తిరిగి బైటికొచ్చాడు పాములా కదిలే సుజాత టీచర్ కళ్ళముందు మెదిలింది. స్కూలుకి ఎదురుగావున్న పార్కులోకి వెళ్ళి పెద్ద చెట్టుకింద, ఒంటరితనమే తనకున్న తోడు అన్నట్టు కూచున్నాడు రవి. సాయంత్రం స్కూలు అయ్యేవరకు ఆ పార్కులోనే వున్నాడు. ఏం తోచక కొంత, నిన్నటిదెబ్బకి బొబ్బెక్కిన చేతి మంటకి కొంత సాయంత్రంలోపు చాలా సార్లు అరచేతిని చూసుకున్నాడు.

స్కూలు మానటానికి యిష్టపడని రవికి ఆ రోజు స్కూలు మానేసినందుకు అంత బాధ అనిపించలేదు. కానీ సాయంత్రం యింటికి తిరిగి వస్తుంటే ఎప్పుడూ లేంది విసుగ్గా అనిపించింది రవికి.

* * *

సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ పాసై ఎక్కడా సరైన వుద్యోగం దొరక్క, ఆ ప్రయివేటు స్కూల్లో నెలకి తొంభై రూపాయల జీతంతో తప్పనిసరిగా ఆ వుద్యోగం చేస్తున్న సుజాత టీచర్ కి విసుగ్గానే వుంది.

"ఒక్కడూ తిన్నగా పుస్తకాలేనా కొనుక్కుని ఏడవడు.. చదువు చెప్పటం ఎలా...." అన్నంత వరకే సాగుతోంది సుజాత ఆలోచన. అంతకుమించి. ఆ స్కూలు గురించి. ఆ పిల్లల గురించీ ఆలోచిస్తే సుజాతకీ విసుగ్గానే వుంటోంది.

* * *

ఆఫీసు అవగానే మూడోరోజుకాళ్ళీడ్చుకుంటూ పుస్తకంకోసం వెడుతున్న రామారావుకీ నిరుత్సాహంగానే వుంది.

పెటిన రికార్డే తిరిగి పెట్టాల్సి వస్తోందని షాపతనికీ కొంచెం యిబ్బందిగా వున్నా, రామారావు వెళ్ళేటప్పటికి అతను యెవరికో పాతకథే చెపుతున్నాడు. ఆఖరి కాపీ అంతకుముందే అయిపోయిందని, కావాలంటే యెక్కువ ధరకి పక్కనుంచి తెప్పిస్తాననీ అంటున్నాడు.

రాత్రికి యింటికి వస్తూ రామారావు పుస్తకం తీసుకొచ్చాడు. ఆరు రూపాయల పుస్తకం. పది రూపాయలుగా విలువ పెంచుకుంది. తండ్రి యిచ్చిన ఆ పుస్తకాన్ని ఏదో తప్పు చేస్తున్న వాడిలాగే తలొంచుకొని నిరుత్సాహంగా అందుకున్నాడు రవి.

తన తప్పేం లేకపోయినా రవి పసి మనసువడ్డ బాధకి, ఆ చిన్న హృదయంలో చోటు చేసుకున్న నిరుత్సాహానికి మూలం వుంది. వీటిని అన్నింటినీ కమ్మేస్తున్న లోటూ వుంది. 'వ్యక్తులదే తప్పు' అన్న భ్రమ కలిగించే నేర్పుంది ఆ లోటుకి

★